**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**తేది : 03 మార్చి, 2021,**
**విజయవాడ.**

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారికి,**
**గౌరవ ముఖ్యమంత్రి,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,**
**వెలగపూడి.**

ఈ రోజు సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావుగారు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము – జెప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి

**విషయం : విజయవాడలో రేషన్ సరఫరా, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా,**

ఈ రోజు విజయవాడ నగరంలో పర్యటిస్తున్న సందర్భంగా మా దృష్టికి వచ్చిన రెండు ప్రధాన సమస్యలను తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

ఇంటింటికీ రేషన్ పథకం అమలులో ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీధిలో వాహనం నిలబెట్టి లబ్ధిదారులను అక్కడికే రప్పించడం వల్ల గంటల తరబడి పనులు మానుకుని రేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. అందులో వేలిముద్ర మిషన్లు కూడా సరిగ్గా పనిచేయడం లేదు. ముందస్తు సమాచారం సరిగ్గాలేనందువల్ల రేషన్ కూడా తీసుకోలేకపోతున్నారు. షాపుల్లో ఇవ్వడంలేదు. కాబట్టి వాహనం దగ్గర రేషన్ తీసుకోని వారికి ఎప్పుడైనా రేషన్ షాపు దగ్గర ఇచ్చేలా చర్యలు తీసుకోగలరు. లేనియెడల ప్రజలకు రేషన్ దొరక్క, పనులు కోల్పోయి నష్టపోవాల్సి వస్తున్నది.

విజయవాడ వన్‌టౌన్‌లో మంచినీరు కలుషితమై ఎర్రరంగులో వస్తున్నది. గత వారం రోజులుగా స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువస్తున్నా ఇంతవరకూ పరిష్కారం కాలేదు. ప్రకాశం బ్యారేజి రిజర్వాయరులో నాచు వల్ల పంపింగ్‌హౌస్‌లోనే జలం అలా రంగు మారుతున్నదని అధికారులు చెబుతున్నారు. కానీ ఈ నీరు తాగిన ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. తక్షణం మీరు జోక్యం చేసుకుని పరిశుభ్రమైన నీరు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోగలరని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(వి.శ్రీనివాసరావు)**
కేంద్రకమిటీ సభ్యుడు